మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 15 ఏప్రిల్ 2024 పేజీలు 8

# అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని బస్ స్టాండ్ సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ నిరంతరం పోరాడి అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేం ద్ర ప్రతాప్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి.పాండు, తదితరులు పాల్గొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో డా.బి.అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించండి అండగా ఉంటా

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి , కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు . ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టౌన్ లోడింగ్ అన్ లోడింగ్ హమాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు బాగుండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకు మీ అందరి సహకారం ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ కావాలని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు హమాలి సంఘం కోసం గడియారం చౌరస్తా వద్ద షెడ్ నిర్మాణం చేశామని, భవిష్యత్తు లో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ప్రతి ఒక్కరూ ఓ సైనికుడిలా కాంగ్రెస్ పార్టీ విజయం లో భాగం కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మట్టి బిడ్డ, మన కన్నీళ్లు తుడిచేందుకు మన తోడై, , మన కష్టాలను తెలిసిన తోబుట్టువుగా మన అభివృద్ధి కి బాటలు వేస్తాడు అని ఆయన చెప్పారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం, మన తలరాతలను మనం రాసుకునే అద్భుతమైన అవకాశం ఇంతకుముందు రాలేదు ఇప్పుడు వచ్చిన అవకాశం భవిష్యత్తు లో పరిస్థితి తెలియదు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు ఎన్ పి వెంకటేష్, కిల్లెల గోపాల్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, హమాలి సంఘం సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, రామచంద్రయ్య, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి సోమవారం రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఏలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి రౌండ్ సర్కిల్లో భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి, వి. ఐ. పి గ్యాలరి, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, పార్కింగ్ బందోబస్తు, విఐపి కాన్వాయ్ కు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఎస్పీ తో పాటు డి.ఎస్.పి ఎన్.లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు

## అంబేద్కర్ ఆశయ సాధనలో నడవడమే మనమిచ్చే ఘనమైన నివాళి

### - జిల్లాకలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలోను, పాటించడంలోను కృషి జరిపిన ప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నిదేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దేశరాజ్యాంగాన్ని రచించడంతో మనందరికీ ప్రజాస్వామ్యం లభించిందన్నారు. అంటరానితనం, అసమానతలను రూపుమాపేందుకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభాతృత్వాన్ని సమానంగా అనుభవించే విధంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఎమ్మెల్యేనయ్యా..

## - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల వల్లే తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జడ్చర్ల సిగ్నల్ గడ్డ, పాతబజార్, బూరెడ్డి పల్లి లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో జడ్చర్ల అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన 134వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే మన బతుకులు, భవిష్యత్తు మారుతుందని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పరిస్థితుల్లో సైతం కిలోమీటర్ల మేర పిల్లలు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లడం, కనీసం చొక్కా, చెప్పులు కూడా లేకుండా విద్యను అభ్యసించడం ఇలాంటి సంఘటనలు చూస్తున్నప్పుడు చాలా బాధ కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు, రాజకీయ నాయకులు గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే అని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు అందరం పార్టీలకతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దళితవాడలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తన సొంత గ్రామం రంగారెడ్డిగూడెం లో రూ.30 లక్షలతోవంద శాతం సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా అయ్యి కేవలం నాలుగు నెలల

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
15 ఏప్రిల్ 2024

## ఎమ్మెల్యేనయ్యా..

**(మొదటి పేజీ తరువాయి)**

అయిందని ఇప్పుడే మార్పు మొదలైందని అన్నారు. కొట్లాటలు, ద్వేషాలు ఈర్షలకు ఎవరు పోవద్దని కలిసికట్టుగా ప్రశాంతంగా జడ్చర్లను అభివృద్ధి చేసుకుందామన్నారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాలతో పాఠశాలలో మౌలిక వసతులతో పాటు డిజిటల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులు కూడా ఆంగ్ల విద్యపై ఫోకస్ పెంచాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కింద కావాల్సిన నిధులకు సంబంధించి అందరూ కలిసి నివేదిక తయారు చేస్తే నిధులు సమకూర్చే ప్రయత్నం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, దళిత సంఘాల నాయకులు కొంగలి నాగరాజు, మోహన్ రాజ్, డి. కృష్ణయ్య, కరాటే శ్రీను, టైగర్ జంగయ్య, దగ్గుల బాలరాజ్, బాల్ నర్సింహా, కౌన్సిలర్లు శశికిరణ్, చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, కాంగ్రెస్ నాయకులు బాదిమి శివ కుమార్, బుర్ల వెంకటయ్య, మీనాజుద్దీన్, హన్మగళ్ళ వేంకటేష్, తుంగ రఘు, రఘు గౌడ్, మాచారం రాజేందర్, కురుమూర్తి, రవి, పకీర్ జహంగీర్ పాషా, ఇందిరా నగర్, వెంకటేశ్వర కాలనీ, పాత బజార్ అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అన్ని విద్యుత్ ఉపకేంద్రలకు నేడు (సోమవారం) ఉదయం 9:00.గంటల నుండి 11:00 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఈ సమయంలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ మండల అధికారి ఏ ఈ శ్రీశైలం తెలిపారు. వేసవి కాలంలో విద్యుత్ అవసరం అధికంగా ఉంటుంది,అందుకు అనుగుణంగా మెరుగైన విద్యుత్ సరఫరా కోసం వనపర్తి ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి రేవల్లి కి వచ్చు 220 కె వి పిడర్ మరమ్మత్తు కోసం సరఫరా నిలిపివేసి ,లైన్ వెంబడి సమీక్ష నిర్వహించి ,తద అనుగుణంగా మరమ్మతు పనులు చేస్తామని,అన్ని ఉప కేంద్రాలలో కూడా ఉన్న కొన్ని చిన్న చిన్న మరమ్మతు కూడా పూర్తి చేస్తామని , చెప్పారు. మూడు ఉప కేంద్రలు( రేవల్లి, చేన్నారం, బండరాయి పాకులా,) పరిదిలో మొత్తం విద్యుత్ ఉండదని, అన్ని గ్రామాల విద్యుత్ గృహ వినియోగ దారుల,వ్యవసాయ విద్యుత్ వినియోగ దారులకు తెలియజేశారు. కావున అందరూ సహకరించాలి ఏఈ కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ తగాదాలతో ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మునగాల రమేష్(41) శనివారం మద్యం సేవించి మధ్యాహ్నం భార్య తల్లిదండ్రులతో గొడవపడ్డాడు అయితే మధ్య రాత్రి గదిలోకి వెళ్లి చీరతో ఉరి వేసుకున్నాడు గదిలో ఏదో శబ్దం వినిపించగా భార్య జయమ్మ పక్క గదిలో ఉన్న మరిది మధును పిలిచి విషయం తెలుపగా గది తలుపులు పగలగొట్టి చూడగా గదిలో ఉన్న ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడని నిర్ధారించుకున్నారు ఆదివారం రోజు భార్య జయమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు బాధితుడికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన మునగాల రమేష్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకొని వనపర్తి ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి పార్థివ దేహాన్ని కి నివాళులర్పించి కుటుంబాని ఓదార్చారు ఆయన వెంట వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీరంగాపురం జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ తదితరులున్నారు.

## ఓబిసి మోర్చా సమ్మేళనాలను విజయవంతం చేయాలి

### - ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్



**వనపర్తి టౌన్, వేఎంజ ంగ్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధి లో ఓబీసీ మోర్చా నిర్వహించబోయే రెండు సమ్మేళనాలను పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ,నరేంద్ర భూపతి, ఓబీసీ మోర్చా వనపర్తి నియోజకవర్గం ఆశన్న, ఓ బీసీ మోర్చా మండల అధ్యక్షులు వినోద్ సాగర్, రవి ,వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు.

## స్థానికునిగా మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాం : ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి అధికారం లో వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలులో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి ఓటు తో బుద్ధి చెప్పాలని ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. 2500 మహిళా భృతి ఫించన్ లేదు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని కాలం వెళ్ళదీస్తుంది.గతంలో మంచి నీటి కరువు విద్యుత్ కోతలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లో ఓల్టేజితో రైతులు అప్పుల బాధ తాళలేక ఇబ్బందులు పడుతున్నారు.భీమా రైతు బంధు ఇవ్వడం లేదు గత ప్రభుత్వం ఆపలేదు.ఏం ఇవ్వనీకే శాతనైతలేదు.ఇప్పుడు కూడా బీఆరెస్ పార్టీకి ఓటెయకపోతే వాళ్ళిచ్చిన హామీ బందవుతాయి.నవాబుపేట్ నుంచి కొందుర్గు వరకు డబుల్ రోడ్డు వేసినం.ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసినం.గెలిచినా ఓడినా ప్రజలకు అందుబాటులో ఉంటాము.గిరిజన తాండా లు పట్టింకోని గత డెబ్బై సంవత్సరాల పాటు ఉన్న ప్రభుత్వాలు బీఆరెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి నుంచి ఏం మోసం జరిగిందని ఆయన అన్నారు. ఓడినా ప్రజా క్షేత్రంలో ఉండి కార్యకర్తలకు అండగా ఉంటాం.అబద్ధాలన్నీ నమ్మి మోసపోయిన విషయాన్ని పెద్దగా పట్టించుకోకుండా ఇప్పుడు అయినా జాగ్రత్తగా పనిచేయడం వల్ల ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మరో సారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్న సందర్భంగా గత పదేళ్లుగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం అభివృద్ధి రైతులకు రైతు బంధు భీమా వ్యవసాయ సంబంధిత సబ్సిడీ లాంటి అభివృద్ధి కోసమే పని చేసే వారికి పట్టం కట్టాలని అన్నారు.మాయ మాటలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు అని అన్నారు.రైతు బందు బంద్ చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఏమయింది అని అన్నారు .ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి నాగిరెడ్డి మెండె లక్ష్మయ్య మెండె శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు యాదయ్య యాదవ్ మధుసూదన్ రెడ్డి ప్రతాప్ కె శ్రీనివాస్ కృష్ణ గౌడ్ తెలుగు లక్ష్మయ్య లోకిరేవు సత్యం సంజీవరెడ్డి గోపాల్ గౌడ్ అబ్దుల్లా గండు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పేట ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలి

### - కొడంగల్‌కు 2 వెయిల కోట్లు, పేట సున్న బడ్జెట్ - కొండా సత్య యాదవ్.. బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా కాకుండా మా పేట సొంత జిల్లా వ్యక్తి మా సొంతింటి మనిషి అని రేవంత్ రెడ్డి అంటేనే పేట ప్రజల మనసు లోని భావన, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేట జిల్లా ప్రజలపై నిజమైన ప్రేమ చూపాలి. జిల్లా పైన వివక్షత పాలన సరికాదు.ఎందుకంటే గతంలో ఎలక్షన్స్ ముందు నారాయణపేటకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారు నారాయణపేట ప్రజలంటే తనకు ఎంతో ప్రేమని నారాయణపేట, కొడంగల్ పక్కపక్కనే ఉన్న రెండు నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళలాంటివని రేపు అధికారంలోకి కాంగ్రెస్ వచ్చినప్పుడు నేను ఏ స్థాయిలో ఉన్న నా నియోజకవర్గ కోడంగల్ కి ఎన్ని నిధులు అయితే వస్తాయో అన్నే నిధులు నారాయణపేట నియోజకవర్గానికి సమానంగా ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యాక కోడంగల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు. పేట ప్రజల హామీ తుంగాలో నెట్టి నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. అంతా వివక్షత ఎందుకు చూపిస్తున్నారు అందుకు కారణం ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. ఎంపీ ఎలక్షన్స్ వరకు మౌనంగా ఉండి తర్వాత పేట ప్రజలపై పుండు మీద కారం చల్లినట్టు, ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా మీ నిర్ణయాలతో జిల్లా రద్దు చేస్తామని ప్రజల్లో ఆందోళనలో చెందించకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో నారాయణపేట జిల్లా పై నిజమైన ప్రేమ ఉంటే సీఎం రేవంత్ రెడ్డి ఉన్నంతవరకు జిల్లా రద్దు కాదు. జిల్లా కొనసాగుతుంది. అని కచ్చితంగా హామీ ఇవ్వాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ భూమి పూజ చేశారు కానీ ఇక్కడ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంకా రేకుల షెడ్డు కింద విద్యాభ్యాసం కొనసాగుతుంది. సీఎం గారి జిల్లా కేంద్రం లో ఉన్న ఒకే ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంత దీనస్థితి లో ఉందంటే హాస్యాస్పదం. ఎప్పటినుండో అనుకుంటున్నా జిల్లా కేంద్రంలో ని సైనిక్ స్కూల్ నిర్మాణం గత ప్రభుత్వ పాలనలో ఎలాగో జరగాలేదు ఇప్పుడైనా తమరి హయాంలో సైనిక్ స్కూల్ మంజూరు చేసి నిర్మాణం జరిపి విద్యార్థులకు బాసటనివ్వాలి, జిల్లా కేంద్రం మౌలిక వసతుల గురించి ఆలోచిస్తే తెలంగాణలోనే 1945-1946 సంవత్సరంలో ఏర్పడిన మొట్టమొదటి మున్సిపాలిటీ నారాయణపేటలో, కానీ ఇప్పటివరకు మౌలిక వసతులు సరిగా లేవు అందుకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖకు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి జిల్లా కేంద్రంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వాలి. దశాబ్దల కొద్ది అనుకుంటున్నా వికారాబాద్ నారాయణపేట కృష్ణ రైల్వే మార్గం కోసం తమ ప్రభుత్వంలో తీసుకోబడుతున్న కార్యచరణ గురించి ప్రజలకు వివరించాలి. కోడంగల్ ఎత్తిపోతల పథకం 69 జీవో ప్రజలకు సాగునీరు పైపుల ద్వారా కాకుండా కాల్వల ద్వారా అందించినట్లయితే కాలువలో పారుతున్న నీళ్లను మోటార్ల ద్వారా రైతులు పంటను పండించుకుంటారు. పారుతున్న కాలువలో చేపల పట్టడం ద్వారా రైతులకు ఉపాధి దొరుకుతుంది. జిల్లా నిరుద్యోగుల విషయానికొస్తే ఇప్పటికీ జిల్లాలో వ్యవసాయం తప్ప ఉపాధి లేక బ్రతకడానికి ఎంతోమంది ముంబయి, ఇతర ప్రాంతాలకు వలసలుగా వెళుతున్నారు. ఇక్కడ నిరుద్యోగులకు, ప్రజలకు ఉపాధి ఏ విధంగా చూపిస్తారో వలసల మార్గం ఏవిధంగా తగ్గిస్తారు అనే ఈ జిల్లా ముఖ్యమంత్రిగా స్పష్టమైన హామీ ఇవ్వాలి. గత ముఖ్య మంత్రి కెసిఆర్ ఉత్తర తెలంగాణలో సిరిసిల్ల, గజ్వేల్ అంతా అభివృద్ధి కాకున్నా ఎంతో అంత జిల్లా అభివృద్ధికై నిధులు కేటాయించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి పక్కన ఉన్న నియోజక వర్గం పేట జిల్లా ముఖ్య మంత్రి నేటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం ప్రజలు పెట్టుకున్న ఆశలు ఆవిరై నిరాశతో గత ప్రభుత్వాలే ఎంతో కొంత మేలు చేశాయని అభిప్రాయం ప్రజల మనసులో ఏర్పడుతుంది.హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల లాగా ఎలా అయితే ఉన్నాయో నారాయణపేట, కోడంగల్ కూడా అలాగే సరి సమానంగా అభివృద్ధి జరుగుతుందని ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీ ఎక్కడ కనిపించడం లేదు.నారాయణపేట జిల్లా అంతా మామూలుగా ఏర్పడలేదు ఎన్నో ధర్నాలు కొట్లాటలు రాస్తారోకోలు, పోలీస్ కేసులు మధ్య గత ముఖ్యమంత్రితో గుంజుకొని ఏర్పడిన జిల్లా అటువంటి జిల్లాను తొలగిస్తారు అంటే ఇక్కడ ప్రాంతం ప్రజలు ఎవరు చూస్తూ కోరుకునే స్థాయిలో లేరని మామూలుగా వదులుకోరని తమరి ప్రభుత్వంలో ప్రజలు మార్పు రావాలని కోరుకుంటూ తమరికి అధికారం పట్టం కట్టారు అందుకు ఉన్న జిల్లాని అభివృద్ధి చేయడంలో మార్పు తీసుకురావాలే, అందుకు జిల్లాలోని కొత్త మండలాలను కాను కుర్తి, కోయిలకొండ గార్లపాడు గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయండి. వాటిని ఎన్ని రోజులలో ఏర్పాటు చేస్తారనేది ప్రజలకు చెప్పాలి. పేట ప్రజలపై గత పాలనలగా సవతి తల్లి ప్రేమను చూపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విషయంలో ఎక్కడ తగ్గకుండా ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధితో పేట ప్రజలకు మీ గుండెల్లో పెట్టుకొని ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా స్పష్టమైన హామీ జనాలకి ఇవ్వాలని జిల్లా బారతీయ జనతా పార్టీ కోరుతుంది.

## చెరువులో పడి గల్లంతయిన ఘటన

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఉన్న చెరువులో పడి అరువుల పెంటయ్య (60) గల్లంతయిన ఘటన చోటు చేసుకుంది.పెంటయ్య చెరువు గట్టు సమీపంలో ప్రతి రోజు బర్రెలు కాస్తూ ఉంటూ ఆదివారం ప్రమాదవశాత్తు చెరువులో పడి గల్లంతయినట్లు అతని భార్య స్థానికులకు చెప్పడంతో కొందరు చెరువులో దూకి వెతుక్కుంటూ వెళ్ళారు.పెంటయ్య ఆచూకీ లభించలేదు అని గజ ఈతగాళ్లను పిలిపించి గాలిస్తున్నారు అని అతని కుటుంబ సభ్యులు గ్రామస్థులు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దళిత క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు జి.జి పౌలు. స్థానిక ఎస్సై ఆర్ శేఖర్. మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్. దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ .వెంకటేష్ అన్నారు మండలంలోని ఆయా గ్రామాల తోపాటు మండల కేంద్రంలోని తహ సిల్దార్ మండల ప్రజా పరిషత్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దళిత వాడలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర బీఎస్పీ కన్వీనర్ సంతోష్ రెడ్డి అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు కే .గుండన్న. ఎస్ .శేఖర్. సీనియర్ పాత్రికేయుడు. గంజి. బాలరాజ్ మండల విలేకరుల సంఘం అధ్యక్షులు సి. ప్రేమ్ కుమార్. గ్రామ కార్యదర్శి జి. ప్రతాప్.ఎస్. జయరాజు. ఎస్ ఆర్ శ్యాంసన్. బాలరాజ్. ఏం కే విజయ్ ఎం ప్రవీణ్ ఎస్ కృపాకర్ సొలోమోన్ ప్రతాప్ యాకోబ్ జైపాల్ ఎస్ చంద్రన్న ఎం కర్ణ విజయ్ భాస్కర్ జి.నేహేమియా. సైమన్. జి ప్రవీణ్ సుదర్శన్ ప్రమోద్ ఎంబీసీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా అంబేద్కర్ జయంతి

**పాలమూరు మేజర్‌న్యూస్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంచిమి గోపాల్, జాతీయ మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నిరంజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్ కు అర్పించే ఘనమైన నివాళి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య అన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని కెవిపిఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటి యు కార్యాలయంలో ఏర్పాటు చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మాణిక్యం రాజు సత్యం విష్ణువర్ధన్ పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళిని పేర్కొన్నారు. ఆ సంఘం ఉపాధ్యక్షులు ఉమాదేవి నాయకులకు కిష్టయ్య శ్రీనివాసులు సృజన పాల్గొన్నారు. డ్యూటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి వేదిక అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ మోహన్, కమిటీ నాయకులు కురుమూర్తి భాను ప్రసాద్, రాజ్ కుమార్ ,శివ శంకర్, శశి కుమార్, భరత్ ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**పెంట్లవెల్లి, మేజర్ న్యూస్ :** బి.ఆర్ అంబేద్కర్ జయంతి సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పాటలు పాడి నివాళులర్పించడం జరిగింది. ఆ సందర్భంగా ఈశ్వర్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనోవాదాన్ని పాతి పెడదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శివలీల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, ఐకెపి వివోఎ లా సంఘం నాయకులు మురళి , చెన్నమ్మ, అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మా , వరలక్ష్మి, కెవిపిఎస్ నాయకులు శ్రీనివాసులు, రాజు మమత సిఐటియు నాయకులు తిమ్మస్వామి, గోవిందమ్మ,చెన్నమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్ :** ఆదివారం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, అర్.ఐ నర్సింహ, అర్.ఎస్.ఐ శివశంకర్, ఏ.అర్.యస్.ఐ లు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని, సమాజంలో ఉన్నటువంటి అంతరాలను రూపుమాపడానికి పుట్టిన కారణజన్ముడని తాహాసిల్దార్ ఎల్లయ్య అన్నారు.దళిత జాతి అని, ఆపద్బాంధవుడని అంబేద్కర్ లేకుంటే భారత దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు స్త్రీలకు సమాన అవకాశాలు ఉండేవి కాదని ఆయన సమానత్వం కోసం సేవలు చిరస్మరణీయమైనవి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్లయ్య మరియు తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల గోపనపల్లి గ్రామంలో ఆదివారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133. వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం కు అంబేద్కర్ సంఘం నాయకులు పెద్దలు గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు కోట్ల కాంత్ రెడ్డి. కోట్ల అక్షయ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కే శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీ రామస్వామి అనంత విజయభాస్కర్ రెడ్డి ఎంపిటిసి సభ్యుడు ఆంజనేయులు ఎల్లారెడ్డి ఆటో బంద్ అన్న ఆటో బుక్ ఆ పాషా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని ఆదివారం నాడు బలుసుపల్లి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా. చేపట్టారు బలుసు పల్లి గ్రామానికి చెందిన ప్రజలు అంబేద్కర్ సంఘం నాయకులు యువ నాయకులు దేవరకద్ర మండల నాయకులు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని మండల నాయకులు పిలుపునిచ్చారు. వచ్చినటువంటి అంబేద్కర్ సంఘ నాయకులు కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు యువ నాయకులు మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

























**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, సుధాకర్, హనుమ నాయక్, శ్రీధర్ రెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్, శేఖర్, సైదులు, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజీలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యన్. చంద్ర కిరణ్ హాజరయ్యారు.కార్యక్రమం లో డా చంద్రకిరణ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారి నా వర్గాల ఆశాజ్యోతి దళితజాతి అని ఆపద్బాంధవుడని,అంబేద్కర్ లేకుంటే భారత దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు స్త్రీలకు సమాన అవకాశాలు ఉండేవి కాదని,ఆయన సమానత్వం కోసం సేవలు చిరస్మరణీయమైనవని, రాజ్యాంగ రచన కోసం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, మహనీయుల ఆశయ సాధన కోసం విద్యార్థులు పాటు పడాలని కోరారు. డా కృష్ణయ్య మాట్లాడుతూ, సమాజంలోని అంతరాలను రూపుమాపుతూ రిజర్వేషన్ వ్యవస్థను రాజ్యాంగంలో ప్రవేశ పెట్టిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని,సమాజంలో ఉన్నటువంటి అంతరాలను రూపుమాపడానికి పుట్టిన కారణజన్ముడని అన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా రవి కుమార్, డా రవీందర్ గౌడ్, డా పండుగ రామరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎంపీపీ బరిగెల సుదర్శన్ అన్నారు మండల కేంద్రము లోని అంబేద్కర్ భవనం దగ్గర ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సుదర్శన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవించినంత కాలం సమాజం కోసం దేశం కోసం కష్టపడి తన కుటుంబానికి లెక్కచేయకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలతోపాటు అందరి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసి అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం స్వాతంత్ర్యం ఇచ్చి రాజ్యాంగంలో అన్ని విధాల హక్కులను పొందుపరిచారని అన్నారు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ హక్కులు సాధించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శశిరేఖ బాలు స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ తహసిల్దార్ రాజు నాయక్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బుచ్చయ్య నాయకులు బాలయ్య వెంకటయ్య దేవయ్య. రాజేశ్వర్ తిరుపతయ్య. లాలు విజయ్ రవీంద్ర. లక్ష్మారెడ్డి డానియల్ జహీర్.జగన్ గౌడ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో బి.నర్సిములు లక్ష్మారెడ్డి ,కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్ ,ఏ. రవికుమార్, గొల్లపల్లి శంకరమ్మ నారాయణ, పి.నర్సింలు, శంషొద్దీన్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్ గాయత్రి అనిల్ ,హనుమంతు , లక్ష్మన్న, అసముద్దీ న్, పెద్దింటి మల్లేష్, కల్లూరి గోవర్ధన్, అబ్దుల్ రెహమాన్, ప్రవీణ్, శివకుమార్, నర్సింలు గౌడ్, రాములు, వడ్డే బాలరాజ్, మొగులప్ప, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన అట్టడుగు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ కాంగ్రెస్ యువకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు జయసేన రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ స్వామి వెంకటేష్ దానం జగన్ రాజు కాళ్ళ రాజు సురేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి నాయకులు శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజ్ దేవస్వామి రావుఫ్ మదవులు దామోదర్ రెడ్డి మల్లయ్య గౌడ్ బెన్నీ తదితరులు వున్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్విఆర్ రాజు యాదవ్, నెంబర్ నరసింహ, స్వామి నాయుడు, విజయభాస్కర్, కొండపల్లి రమేష్, నాగరాజు, తెలంగాణ నాగరాజు, సీఎం నర్సింలు, రఘు, బుల్లెట్టు లక్ష్మన్న, రామ్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత నిర్మాణమే లక్ష్యంగా బీజేపీ సంకల్ప పత్రం
### - బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజలలో అనేక వర్గాల నుండి అనేక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు తీసుకొని.. వాటి ఆర్థిక, ప్రపంచ రాజకీయ, ప్రస్తుత పరిస్థితులలో అమలు చేసే వీలు.. ఇలా అనేక విషయాలను పరిగణలోకి తీసుకొని బిజెపి మేనిఫెస్టోని జాగ్రత్తగా తయారు చేయడం జరిగింది అని బీజేపీ సంకల్ప్ పత్రం ఎన్డీయే ప్రభుత్వ విజయాల యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది , 2047 నాటికి వికసిత భారత్‌ను నిర్మించాలనే విజన్‌ను మన ముందు ఉంచుతుంది అని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్ అన్నారు. ఈ సందర్భంగా సంకల్ప పత్రంలో కొన్ని ముఖ్యమైన అంశాలు ప్రస్తావించారు. ఇవన్నీ మోడీగారి ఆత్మనిర్భర భారత్ కి పునాదులు అని ఆయన వ్యాఖ్యానించారు. అతిముఖ్యంగా చూస్తే మహిళలకు, పేదలకు, రైతులకు, యువకులకు అందరికి భవిష్యత్తుకు ధీటైన బాటలు వేసే ఈ సంకల్ప పత్రం మోడీ గారు పెట్టిన 400 లక్ష్యాన్ని చేరడం సులభ సాధ్యమే అన్నారు.తెలంగాణ ప్రజలందరూ మళ్ళీ మోదీ ని ప్రధాని చేయడానికి బీజేపీ గుర్తు కమలానికి ఓట్ వేసి మోదీ తలపెట్టిన వికసిత భారత్ నిర్మాణంలో భాగ్యస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఆశప్రియ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**మక్తల్,మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మహబూబ్ నగర్ పార్లమెంట్ సోషల్ మీడియా సమన్వయకర్తగా నియమించబడ్డ తిరుపతి ఆశాప్రియ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమ నాయకురాలు లలితా ముదిరాజు వారి కూతురును ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశి రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రతాప రెడ్డి, నరసింహులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం రోడ్ షో లో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లురవి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మండల పార్టీ నాయకులకు కలిసి నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గారికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని పజల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి నాయకులు శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజు మల్లయ్య గౌడ్ మదవులు దామోదర్ రెడ్డి బెన్నీ ముబారక్ బైరాపాగా రాజు తదితరులు మండలం గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముంపు గ్రామం భూత్పూర్ కు పునరావసం ఎప్పుడు కలిపిస్తారు
### పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కాట్రపల్లి, ఎర్నగన్ పల్లి,భూత్పూర్ గ్రామాల్లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పర్యటన చేస్తూ యువతను రైతులను మమేకము చేస్తూ ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ... భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా నష్టపోయిన గ్రామాన్ని సందర్శించి భూత్పూర్ గ్రామాన్ని పునరావాస కేంద్రంగా ఎప్పుడు ప్రకటిస్తారు అని దాదాపుగా 15 సంవత్సరాల అవుతున్న భూములు అన్నింటిని పోగొట్టుకొని అనేక గ్రామాలకు వెలుగునిచ్చి, వారి జీవితాల్లో మబ్బులు చాటుకుని భయంతో బతుకుతున్న భూత్పూర్ గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పునరావాస ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్ పెంచాలని కళ్యాణ లక్ష్మి పెంచాలని వారిచ్చిన అనేక హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని అన్నారు సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వెంకటేష్, చెన్నయ్య గౌడ్ రాము బల్ రెడ్డి, విజయ్,అజయ్ కుమార్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## చేరికల కమిటీ అసెంబ్లీ మెంబర్ గా మామిడిమాడ భాస్కర్
### - కాంగ్రెస్ బిఆర్ఎస్ కు భారీ షాక్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో భారీ చేరికలు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ చేరికల కమిటీ జడ్చర్ల అసెంబ్లీ మెంబర్ గా మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన మామిడి భాస్కర్ ని నియమిస్తూ భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా మామిడి భాస్కర్ మాట్లాడుతూ చేరికల కమిటీ అసెంబ్లీ మెంబర్గా నియమించిన పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ప్రజల ఆశీస్సులతో బిజెపి అభ్యర్థి డీకే అరుణ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు పార్టీలో తనకు సంపూర్ణ సహకారం అందిస్తున్న జడ్చర్ల నియోజకవర్గ నాయకులకు అసెంబ్లీ కన్వీనర్లకు పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వేముల ఈదుల బాయి తండా కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి. రవి గౌడ్. ప్రభాకర్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మనువాదులు రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారు
### - ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్న భాష



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మనువాదులు రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారని ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు మున్న భాష అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఐక్యవేదిక నాయకులకు, గద్వాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్నాభాష మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలని ఉన్నత స్థానానికి తేవడానికి ఎంతో శ్రమ కోర్చి మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే.. అలాంటి రాజ్యాంగాన్ని మనువాదులు తుంగలో తొక్కి కుల మతాల్లో చిచ్చుపెట్టి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అధికారమే ముఖ్యమనే రీతిలో ప్రజల శ్రేయస్సును శాంతి భద్రతలను గాలికి వదిలేసి మెజార్టీ వర్గం మైనార్టీ వర్గాలను రెచ్చగొట్టి ఓట్లు సీట్లు మాత్రమే మాకు కావాలి, ప్రజల బాగోగులు మాకు అవసరం లేదనే రీతిలో వీళ్ళ ప్రవర్తన ఉందన్నారు. ఈ దుర్మార్గుల కారణంగా ప్రశాంతంగా ఉన్న భారతదేశం అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు మేల్కొని బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన మన చట్టాలను గౌరవించి భారతదేశ ఐక్యతకు పాటుపడాలని ఎంఐఎం పార్టీ మిమ్మల్ని కోరుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు జాయింట్ సెక్రెటరీ ఇమాముద్దీన్, మండల అధ్యక్షులు ఎండి రఫీ, మండల జనరల్ సెక్రెటరీ షర్ఫుద్దీన్, మండల నాయకులు ఫారూఖ్ సాబ్, టౌన్ యూత్ నాయకులు నదీమ్, జావేద్, జుబేర్, ఇస్మాయిల్, జాఫర్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు - ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సీఎం పర్యటన నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు ఎస్పీ లు -02, 5 గురు డిఎస్పి లు, 25 గురు సి.ఐ లు, 65 మంది యస్ ఐ లు , ఏ. ఎస్. ఐ, హెచ్. సి లు -75, పి. సి లు, హెచ్. జీ లు-415, మహిళ పోలీసులు-50 మంది, 02 రోప్ పార్టీలు, 02 %యూ్రా% ప్లాటున్స్, స్పెషల్ పార్టీ పోలీసులు, 02 %ుదీ్రూ% ప్లాటూన్స్ లతో మొత్తం 670 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శెట్టి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 12 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ గ్యాలరీలో పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు ఎన్ లింగయ్య, మహేష్, శ్రీనివాసులు, సిఐ లు, యస్. ఐ లు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు

## యుగాది పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభంను పురస్కరించుకుని ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం పరిధిలోని కాకర్లపాడు గ్రామంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబ్ నగర్ 2 కమిటీ సభ్యులు నాగ్యా నాయక్ శ్రీనివాసులు, సావిత్రమ్మ, కిషోర్, వెంకటేష్, కే తిరుపతయ్య అశోక్, అనసూయ, రెహాన్, శుభాష్, లోహిత, అక్షయ్, విష్ణువర్ధన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో యుగాది పండుగ విశిష్టత %ఽ% త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.త్రిమత ఏకైక గురువు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు.జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది.అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే "తెలుగు నూతన సంవత్సర యుగాది పండుగ రహస్యం ను గ్రామస్తులకు తెలియజేశారు.యు(ఉ)గాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ (ఉ)యుగాది అని తెలిపారు.పూర్వం యుగాది రోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని ఆరు ఆరు గుణముల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారు.తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారు. అంత వరకు ఉపవాసం ఉండే వారు అని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- మహబూబ్ నగర్ 2 కమిటీ కార్యవర్గ సభ్యుడు నాగ్యా నాయక్ శ్రీనివాసులు, సావిత్రమ్మ, కిషోర్, వెంకటేష్, కే తిరుపతయ్య అశోక్, అనసూయ, రెహాన్, శుభాష్, లోహిత, అక్షయ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితర సభ్యులు ప్రచారం లో పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం పూర్వ విద్యార్థి బ్యాచ్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల మండల్, ఈడిగోనిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కి గురయ్యాయి మృతి చెందిన గవ్వల రాముడు కుటుంబానికి ఆర్థిక సహాయం పూర్వ విద్యార్థి బ్యాచ్ 40.000( 40 వేల) రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి బ్యాచ్ వారి కుటుంబానికి మా మిత్ర బృందం ఎల్లవేళలా భరోసాగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. వారి పిల్లల చదువు కోసము ఏదైనా సమస్య ఉన్న కూడా మా మిత్రబృందం ఎల్లవేళలా అండగా ఉంటామని మా మిత్ర బృందం హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు పాల్గొనడం జరిగింది ఇందులో సుంకులమ్మ మెట్టు వెంకట్రాములు, ఈడిగోనిపల్లి కృష్ణయ్య, వీరన్న,ములకలపల్లి రామ్ కుమార్,తెలుగోనిపల్లి వీరన్న, జర్నలిస్ట్ వెంకటేష్, రాజానరసింహ, శంకర్,చేనుగోనిపల్లి ప్రభాకర్, సురేష్,పాల్వాయి హనుమన్న, అంజి 108,పరుమల శివరాం,నరసింహ, గంజిపేట సుధాకర్, జీ రవి,అగ్రహారం పరుశురాముడు, సంగల రవి, మిగతా మిత్రబృందం పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశి చంద్ రెడ్డి నోరును అదుపులో పెట్టుకో...

## డీకే అరుణ పై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే తాట తీస్తాం...

### విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్



**బాలానగర్ మేజర్ న్యూస్** : మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి భారతీయ జనతా పార్టీ పై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని, తమపార్టీ అభ్యర్థి డీకే అరుణమ్మ పై నోరు పారేసుకునే ముందు ఆలోచించి మాట్లాడాలని భారతీయ జనతా పార్టీ మహబూబ్నగర్ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మేరకు బాలనగర్ మండల కేంద్రంలోని హిల్ పార్క్ రెస్టారెంట్ లో బాలానగర్ మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు బిజెపి ఎంపీ స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎలాగో ఓడిపోతుంది కాబట్టి ఆ పాట అభ్యర్థులు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు శ్రీనివాస్ యాదవ్, మురళి కృష్ణ, చిన్న శ్రీనివాస్ యాదవ్, గౌరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం వి ఎస్ హాస్టల్ లో సండే ఫర్ సొసైటీ నిర్వహణ




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్** : అఖిలభారతి విద్యార్థి పరిషత్ ఎ బి వి పి పాలమూరు జిల్లా కేంద్రంలో డా : భీమ్ రావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎం వి ఎస్ ఎస్సి హాటల్ లో సండే ఫర్ సొసైటీ (స్వచ్ఛత కార్యక్రమం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ ఎఫ్ డి ప్రాంత ప్రముఖ్ స్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయ సాధనాల దిశగా నేటి యువత, సమాజం ఆలోచించి సామరస్యతా భావం నెలకొల్పి దేశ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రము కర్నే రామచంద్ర , పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, జిల్లా సంఘటన మంత్రి మల్లికార్జున్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, వంశీ,గణేష్, అరుణ్, అరవింద్, శివరాం, సిద్ధూ పాల్గొన్నారు.

## చందునాయక్ కు ఉగాది పురస్కారం అందజేత




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వివిధ సామాజిక రంగాలలో సేవలు అందిస్తున్న అచ్చంపేట జర్నలిస్టు చందునాయక్ కు ఆదివారం హైదరాబాదులో ఉగాది పురస్కారం అందజేశారు. పేరుగాంచిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయా రంగాలలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న వారిలో 40 మందిని గుర్తించి బేగంపేట టూరిజం ప్లాజా నందు ఉగాది పురస్కారాలు -2024 అందజేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి పెరుగు శ్రీసుధా, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పొన్నూరు మదన్మోహన్, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంతం ఇతర ప్రముఖుల చేత అవార్డులు ప్రధానం చేశారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ జర్నలిజం, ఇన్సూరెన్స్ రంగంతో పాటు ఆయా సామాజిక సేవా రంగాలలో సొసైటీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఇంతమంది ప్రముఖుల మధ్య తనకు అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందని చందునాయక్ హర్షం వ్యక్తం చేశారు. నా ఎదుగుదలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు రాంబాబుకు ధన్యవాదములు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని పరామర్శించిన మాజీమంత్రి

గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాలపేట మండలం జింకల బీడు తాండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు నాయక్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో కలిసి పరామర్శించారు ఈ ఇటీవల గురైన విషయాన్ని తెలుసుకున్న నిరంజన్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మీడియా నందిమల్ల అశోక్ ప్రేమ నాథ్ వడ్డేమాన్ రవి తదితరులున్నారు.

# అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తా

- అంబేద్కర్ అందరివాడు - దళిత బడుగు బలహీన మహిళ మైనార్టీ వర్గాల సంక్షేమమే అంబేద్కర్ రాజ్యాంగం రచించారు.

- ఆయన పెట్టిన బిక్ష వల్లే నేను ఈనాడు ఎమ్మెల్యే అయ్యాను. - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** దళిత బడుగు బలహీన వర్గాల మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమం కోసమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అంబేద్కర్ అందరివాడు అని నాడు ఆయన రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వల్లే నేను ఈనాడు డాక్టర్గా ఎమ్మెల్యేగా అయ్యానని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో త్వరలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని అందులో దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు ఎక్కువగా అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ జయంతి అంటే ప్రపంచం మొత్తం గర్వపడే రోజన్నారు,ప్రతి ఒక్కరికి హక్కు కల్పించారన్నారు.ప్రతి భారతీయడికి పవిత్ర గ్రంథం బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు.బాబా సాహెబ్ అంటే సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం అన్నారు.డా.బి.ఆర్.అంబేద్కర్ చరిత్ర పిల్లలకి తెలియాలని వివరించాలి,అణగారిన వర్గాలకు హక్కులు కల్పించారన్నారు.అంబేద్కర్ జీవితం మనందరికీ ఆశయం, ఆదర్శం కావాలన్నారు. రాజ్యాంగం ద్వారానే సామాజిక పదవులు ఇవ్వడం, రిజర్వేషన్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతోందన్నారు.వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాల్సిఉందన్నారు,జాతికి వెలిగునిచ్చిన మహనీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. డా.బి.ఆర్. అంబేద్కర్ విద్యార్థి దశలో అంటరానితనానికి గురయ్యారని, సమాజంలో అందరికీ సమానత్వం ఉండాలని ఆయన పోరాడారన్నారు.డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్ప విద్యావేత్త,న్యాయవాది అని అన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా లిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తున్నారని, సంక్షేమ పథకాల్లో సగానికిపైగా బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్నారన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకుని సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ - సభావట్ రవి నాయక్...

- బాలానగర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు...

- నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు...



**బాలానగర్ మేజర్ న్యూస్** : భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా గిరిజన నాయకులు సభావట్ రవి నాయక్ రమేష్ నాయక్ చింతకుంట రవీందర్ నాయక్ , ల ఆధ్వర్యంలో బాలానగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సభావట్ రవి నాయక్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేత గా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శమని బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత దేశానికి దిక్సూచి అని ఆయన అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. చింతకుంట రవీందర్ నాయక్ , రమేష్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కరనీ అన్ని వర్గాల ప్రజల కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ వారు గుర్తు చేశారు. ఈసందర్భంగా బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని బాలానగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మయ్య, వెంకటయ్య, ఆరేళ్ల యాదయ్య, రామచంద్రయ్య, సురేష్ నాయక్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్, కుర్తిర్వాల్ చెరువు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న

- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య.



**గద్వాల మేజర్ న్యూస్** : గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో,కుర్తిర్వాల్ చెరువు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుడు విగ్రహాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పి చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని జడ్పీ చైర్ పర్సన్ సరిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి గోవింద్,గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మాజీ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్,భగవంతుడు, పెదొడ్డి రామకృష్ణ, సద్దంనోముపల్లి గోపాల్, మాజీ సర్పంచులు ఆంజనేయులు, ప్రకాశ్,ఎంపిటిసి రాములు, మహబూబ్ ఆలీ,కర్ణకర్,ఎల్కూర్ నర్సింహులు, జంగం శేఖరయ్య, జంగం రాజశేఖర్,మధు, తిమ్మప్ప,నరేష్,గజ్జెలన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా కున్సీ సూగప్ప ముదిరాజ్..



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులతో కున్సీ సూగప్ప ముదిరాజ్ ఆదివారం సమావేశం నిర్ణయించి అందరి నిర్ణయం మేరకు పాలమూరు పార్లమెంటు అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ప్రకటించారు. పాలమూరు పార్లమెంట్ బరిలో ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు కాబట్టి పాలమూరు పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని ఎంపీ బరిలో తాను ఉంటున్నట్లు సూగప్ప ముదిరాజ్ తెలిపారు. ఒక బీసీ అభ్యర్థి బరిలో ఉంటే విజయం తమదేమని..బీసీ ఓటర్లు అందరూ చైతన్యంతో ముందుకు వచ్చి ఓట్లు వేసుకొని బీసీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కుల సంఘ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్, సంజీవ్ ముదిరాజ్, పండుగ సాయన్న సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ ,పెద్ద విజయ్ కుమార్, మైత్రి యాదయ్య, బీసీ సంఘం నాయకులు రజినీకాంత్, జడ్చర్ల బీసీ సమాజ్ నాయకులు నర్సింలు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి బయలుదేరిన యూత్ కాంగ్రెస్



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నాగర్ కర్నూల్ లో జరుగుతున్న యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్ కర్నూల్ బయలుదేరిన యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు జోగుల రవి వడ్డేపల్లి మండలం అధ్యక్షుడు కృష్ణ కాంత్ ఇటిక్యాల మండలం అధ్యక్షులు రాజ్ కుమార్ అలంపూర్ మండలాధ్యక్షుడు శ్రీనివాసులు రాజోలి మండల అధ్యక్షుడు ఉమర్ మనపాడు మండల అధ్యక్షుడు సిరాజ్ ఉండవల్లి మండల అధ్యక్షుడు చంద్రుడు ఐజ మండల అధ్యక్షుడు తిమ్మరాజు వెళ్లారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
15 ఏప్రిల్ 2024

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**– ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత,ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్, మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం రాజా పూర్ ముఖ్య కూడలిలో నిర్వహించిన జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, బీఎస్పీ మండల అధ్యక్షులు యాదగిరి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కృష్ణయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు రాజాపూర్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజాపూర్ ముఖ్య కూడలిలో అంబేద్కర్ కళా భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని పలువురు నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం నిర్మాత, భారత రత్న డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు యువత కులసంఘాల నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రములోని అంబేద్కర్చౌరస్తాలో మండల నాయకులు గోపాల్ గౌడ్, కొల్లి నర్సింహులు దారా భాస్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల రాజేష్ శాంతయ్య చిర్ప సత్యనారాయణ బంక వెంకటయ్య బంక వెంకటయ్య దేవని ఆనంద్ మల్లెపాగ శ్రీనివాస్ నర్సింహులు ముష్టి శ్రీనివాస్ దేవిడ్ రాజు సంపత్ నీలకంఠం కొల్లూరు గ్రామంలో వాసు యాదవ్ చందర్ నాయక్ రాజన్న సర్పంచ్ భర్త రఘు సేవ్యా నాయక్ శాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గండీడ్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం పెద్దవార్వాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచన విధానాన్ని భావితరాలకు అందించాలని ఆయన ఆశయ సాధనాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, టిపిసిసి మెంబర్ నరసింహారావు, చెన్నారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకట్ యాదవ్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంగం పక్షాన ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి అంబేద్కర్ ఆదర్శనీయుడని వారి ఆదర్శాలను భావితరాలకు అందించాలని వచ్చే స్థలాలు వారు ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్ ,మండల అధ్యక్ష కార్యదర్శులు సుధీర్, శ్రీనివాస్, నాగరాజ్, రామ్ చందర్ ,సతీష్ పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని జెడ్పి వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ 153 వ జయంతి సందర్భంగా జడ్చర్ల సిగ్నల్ గడ్డపై గల అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రమేష్, నాయకులు బి కె ఆర్, కావలి నర్సింహా, శ్రీను నాయక్, శ్రీకాంత్, చిట్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమైక్య,,(ఎ ఐ ఎస్ ఎఫ్ )ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ భీమ్రావు బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ ఈడి, సిబిఐ లాంటి సంస్థలను విచ్చిన్నం చేస్తున్నటువంటి పరిస్థితి బిజెపి ప్రభుత్వం చేస్తుంది కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో యువతరం దేశ ప్రజలు బాబాసాహెబ్ ఇచ్చినటువంటి ఓటు హక్కు తో ఈసారి బిజెపి ప్రభుత్వాన్ని గద్దించాల్సినటువంటి బాధ్యత ఈ దేశ ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, జిల్లా అధ్యక్షుడు కే. లక్ష్మణ్, పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు పవన్ ,జిల్లా నాయకులు శేఖర్. సురేష్. రాజశేఖర్. అశోక్.తదితరులు పాల్గొన్నారు.
















**కోయిలకొండ మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిలకొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గద్దె గూడెం నవీన్ కుమార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశికళ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి. రవి, బీఎస్పీ పార్టీ మండల కన్వీనర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, యాదవ్ కుమార్ , రామస్వామి, గ్రామస్తులు బి.గోపాల్ , వై రాజు గౌడ్, నాగేష్, విక్రమ్ గౌడ్, జగన్ గౌడ్, బాలు గౌడ్, మనోజ్ ,రాజు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పకీర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 6వ వార్డు ఫకీర్ నగర్ లో అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. పకీర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు జాంగిర్ పాషా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఫకీర్ ఖాజా, ఫకీర్ మస్తాన్, రామచంద్రయ్య మాదిగ , మాల వెంకటమ్మ, దక్కలి పెంటమ్మ, ఎరుకలి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్, భాగ్యశ్రీ, రాజేశ్వరి, పూర్ణ, పద్మావతి, నరేష్, వీర మోహన్ పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బాదేపల్లి పట్టణంలోని ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేదలకు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, గోపాల్ గౌడ్, నర్సింలు, గోనెల రాధాకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, బిజెపి నాయకులు , పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కొంగలి శ్రీకాంత్ ,మురళి,మండల అధ్యక్షులు జగదీష్ ,రవి ముదిరాజ్, శ్రీరామ్, గౌరీ శంకర్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆలోచనా విధానాలు అందరికీ అనుసరణీయమని, పేదవారి అభ్యున్నతికి ఆయన భావజాలం మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ వీరబద్రప్ప , బి.సి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, జెడ్పి సి. ఈ. ఓ కాంతమ్మ, ఎస్సి కార్పోరేషన్ ఈడి రమేష్ బాబు, డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, కలెక్టరేట్ సిబ్బంది, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని స్థానిక గిరిజన భవన్లో గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్, ప్రధాన కార్యదర్శి తగిన నాయక్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బిచ్చ నాయక్, కోర్ర హాతిరాం నాయక్, నాగ నాయక్, రాములు నాయక్, హనుమంతు నాయక్, శ్రీను నాయక్, భరత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల మేజర్ న్యూస్ :** దేశంలో అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక ,రాజకీయ రంగాల్లో సామాన్యాయం కోసం అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గద్వాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్నికి, పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నందు మహనీయుడి విగ్రహాన్నికి, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్టీసీ కార్మికులు డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య,పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆ మహనీయునికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాలమహానాడు శ్రీనివాసులు అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన బక్షా భోజన కార్యక్రమానికి జెడ్పి చైర్ పర్సన్ సరిత మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,మధుసూదన్ బాబు,మలమాహానాడు శ్రీనివాసులు, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, కౌన్సిలర్లు నరహరి గౌడ్, నాగులు యాదవ్, నాగరాజు, పూడూర్ కృష్ణ, మహేష్, ఇసాక్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,శ్రీనివాస్ గౌడ్,డిటిడిసి నర్సింహులు,నాగేంద్ర యాదవ్,నాగ శంకర్,పులిపాటి వెంకటేష్,రంజిత్, రాంచందర్,లక్ష్మినారాయణ గౌడ్,రాము యాదవ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,అన్వర్, కరాటే సత్యం,కుంటలు రవి, దడవాయి నర్సింహులు,మేస్త్రీ కృష్ణ,సమీ,దౌలన్న,కుమ్మరి నారాయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**బిజినపల్లి మేజర్ న్యూస్ :** అందరికీ ఆదర్శప్రాయుడు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం కోరారు ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే నేడు మనందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నేటి యువత అంబేద్కర్ పూలే వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి నరిగ ఊసన్న కావలి వెంకటయ్య నరిగ నరేందర్ వాడాల రాము కావలి రాము సూరె సురేష్ మస్కూరి బంగారయ్య కొండల్ రెడ్డి వెంకట్ రెడ్డి శివాజీ గార్లపాటి రవి గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు

**లింగాల,మేజర్ న్యూస్:** ప్రపంచమే గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితం కావాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి, దళిత రత్న, డాక్టర్ తగిలి అరుణ్ కుమార్ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన లింగాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సామ బాలస్వామి,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాలాజీ ఆధ్వర్యంలో అంబేద్కర్ యొక్క 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడారు. అంబేద్కర్ యొక్క ఆశయం బడుగు బలహీనర్గాలు రాజ్యాధికారం సాధించినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుంది అనీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకలను పార్టీలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకోవాలని అంబేద్కర్ పేరును ఏ పార్టి కూడా స్వార్థం కోసం వాడుకోవద్దని లింగాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షులు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షురాలు విజయ లక్ష్మి,బిఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు తగిలి అలివేల,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి అశోక్,ఉపాధ్యక్షులు గద్ద బాలరాజు, కార్యదర్శులు గట్టు కురుమయ్య, తగిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో గల ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ చౌక్ వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి, రామ్ రెడ్డి, విష్ణు, సత్యం, భాను ప్రకాష్, విజయ్, టైలర్ బ్రహ్మజీ, జగదీష్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.



























**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిజెపి నారాయణ ,జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి , అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ,కొమ్ము సామెల్ , సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి, ఏ సీతారాములు, విష్ణువర్ధన్ రెడ్డి ,పార్లమెంట్ కోకన్వీనర్ దాసరాజు ప్రవీణ్, నారాయణ పాల్గొన్నారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో డాక్టర్ అంబేద్కర్ 133 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి రాజకీయ నాయకులు దళిత సంఘం నాయకు యువజన సంఘం నాయకులు లు%శ్రీ% పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ ఎద్దుల గోపాల్ కొమ్మిరి వెంకటేష్ మాజీ సర్పంచి శ్రీనివాసులు, శివ, కాశీనాథ్, ఎండి మతిన్, ఎంగరి గల్ల బాలస్వామి,కొమ్మిరి నగేష్ కురుమయ్య రాజు తదితరులున్నారు.

**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి వివిధ పార్టీల కుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జయంతి కార్యక్రమంలో పెబ్బేటి రామచంద్రారెడ్డి, ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, జంగ బిచుపల్లి యాదవ్, పసుపుల రంజిత్ కుమార్, పెబ్బేటి తేజారెడ్డి, నంది పుల్లారెడ్డి , వడ్డెమాన్ బిచ్చన్న, మునిస్వామి ,తగరం కల్లు శ్రీను, డి న్ కృష్ణ ,రవీందర్ గౌడ్ ,తగరం మైబూసి, మధు, అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు తగరం కురుమయ్య ,మాదిగ దండోరా చిన్నంబావి మండల అధ్యక్షుడు రమేష్, బీఎస్పీ మండల నాయకులు వెంకటేష్,రత్నగిరి కాలనీ యువకులు, జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్ న్యూస్ ):-** మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాలలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ బిఆర్ఎస్ సీపీఎం, దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు, కదిరేపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ విభూది లక్ష్మయ్య ఆధ్వర్యంలో, కేతేపల్లి గ్రామంలో జూపల్లి యువసేన నాయకులు కేతెపల్లి విష్ణు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ అధ్యక్షుడు గోవర్ధన్ సాగర్, నాయకులు పుల్లారావు, ముంతా భాస్కర్ యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి వాల్మీకి నాయుడు అంజి, అది స్వామి, దర్గయ్య సింగోటం జయరాం, అశోక్ నాయుడు, రాజు, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని శాంతినగర్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి. అయ్యు రాజు. రాఘవేంద్ర. ఆంజనేయులు .అంజన్న గౌడ్. అంజి. రవి .శివ. జోగి మహేష్ .నాగేష్ .బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ సంఘం పెద్దలు యువ నాయకులు ఆధ్వర్యంలో మొదటగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం అటు నుండి భారీ ఎత్తున ర్యాలీ వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర గ్రామ పంచాయతీ %జుూ% సీత్య నాయక్ , మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి.అంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుకే.రాజు ,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ కోట ప్రదీప్ కుమార్ మరియు వార్డ్ మెంబర్లు చెన్నప్ప బాలరాజు జగన్ మోహన్ ,రామస్వామి, జయరాజు, రామాంజనేయులు తుట్ల వెంకట్ నరసింహులు మేకానిక్ అంజి ,బాలు హనుమంతు విజయ్ డి రాము,రవి,శ్రీను,విజయ్, వెంకటేష్ బాలకృష్ణ ,నాగరాజు ,యాదగిరి,విజయ్,సత్తి, వెంకటేష్,రఘు,కృష్ణ, గౌరి,ఇంద్ర రాజు,శ్రీను,భంగి రాజు,కృష్ణయ్య,మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ విద్యాశాఖ ఆధ్వర్యంలో మరియు ప్రభుత్వ ప్రైవేట్ ఆఫీసులలో స్కూళ్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు.అధికారులు మాట్లాడుతూ భారత దేశంలో యుగయుగాలు వస్తున్న దురాచారాలను ఎప్పుడో 1891లో పుట్టిన వ్యక్తి మార్చాడంటే, ఇప్పటికీ ఆయన స్ఫూర్తి ఈ దేశంలో కొనసాగుతున్నదంటే ఆ వ్యక్తి ఎంత శక్తివంతుడై ఉండాలో మనమంతా ఆలోచించాలని చెప్పారు. మనుస్మృతి ఆచారాలను సమాధి చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికే దక్కుతుందని తెలిపారు. అంబేద్కర్ సాగించిన విద్యా ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకమన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకను ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బీసీ సంఘాలతో పాటు ఎమ్మార్పీఎస్ మాల మహా నాడు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మీసాల స్వామి బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య మాల మహానాడు మండల అధ్యక్షులు దొడ్డి విష్ణు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్ హమీద్ అక్కి ఎల్లాగౌడు జనార్ధన్ తిరుమలేష్ అంతయ్య చెన్నయ్య మల్లేష్ నందు బుచ్చిరాములు జగన్ భగవంతు జంగయ్య నారాయణ బాలస్వామి లక్ష్మణ్ బండ పల్లి కృష్ణ అయినాలరమేష్ వెంకటయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి నూట ముప్పై మూడు సంవత్సర%శీ% పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్రాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు మహిళలు కోలాటాలతో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి అచ్చంపేటలో జరుగుతున్నటువంటి అంబేద్కర్ మహాసభకు బైక్ ర్యాలీగా వెళ్లారు అంబేద్కర్ చేసినటువంటి మహత్తర కార్యక్రమాలను గుర్తుచేసుకొని భారత రాజ్యాంగ నిర్మాత ఆయన చేసినటువంటి సేవలను ఆయన రాసిన రాజ్యాంగాన్ని అందరికీ సమాన హక్కులను ఉండాలని ఆయన కోరుకున్నారు అని స్మరించుకున్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** ప్రపంచ మేధావిగా పేరుగాంచిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే ఘనమైన నివాళి అని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు.ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి పురస్కరించుకొని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు ఆధ్వర్యంలో రాయవరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ పెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, ఎంపీటీసీ మోహనరెడ్డి, పసుపుల శివయ్య, శ్రీను యాదవ్, తిరుపతయ్య, అంజయులుగౌడ్ ,వెంకటేష్ రాజు నాయక్, మహేష్, వంశీ ,విక్రమ్, మహేష్ ,మల్లేష్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు కొనసాగిద్దాం - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రవికిషన్, మాల మహానాడు జాతీయ నాయకులు మంత్రి నర్సింహా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిషన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంటరానితనం మీద అలుపెరుగని పోరాటం చేసి సమాజంలో అణగారిన వర్గాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్న భారత రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది సమక్షంలో బిఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది, జిల్లా ఎస్పీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయ సాధనలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని పోలీస్ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. అలాగే అడిషనల్ఎస్పి సి.హెచ్ .రామేశ్వర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క జీవిత కథను సిబ్బందికి గుర్తు చేశారు , ఈ కార్యక్రమంలో %=×% అడ్మిన్ జగన్, %ూ×% గౌస్ పాషా గారితో పాటు దాదాపుగా 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 90 సంవత్సరాలు దాటిన వృద్ధురాలుకు ప్రభుత్వ బీపీ మందులు పంపిణీ చేసిన ఎన్సిడి కోఆర్డినేటర్స్



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న రాఘవేంద్ర కాలనీ నందు నివాసముంటున్న హబీ ్దాభి 90 సంవత్సరాలు గల వృద్ధురాలకు ప్రైవేట్ లో డబ్బులు పెట్టి కొని వాడుతున్న మందులను ఆపి ఎన్సిడి కి సంబంధించిన ప్రభుత్వ మందులు (తెలమిసర్తన్ ..40 ఎం జి) మందులను వాడాలని అర్బన్ హెల్త్ సెంటర్ హనుమంతు మరియు ఆశా కార్యకర్తను పిలిపించి నెలకు సంబంధించిన మందులను జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ ద్వారా అమిదాబికి పంపిణీ చేశారు. నెల నెల ఇంటి దగ్గరనే పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ తెలిపారు. ప్రతి ఇంట్లో ప్రైవేట్ మందు వాడుతున్న బీపీ షుగర్ మందులను చూసి మన గవర్నమెంట్ లో ఉన్నట్లయితే అవి పంపిణీ చేయాలని మోటివేషన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్సూద్,అర్బన్ హెల్త్ సెంటర్ హనుమంతు, ఆశా కార్యకర్త సుప్రియ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా బతకాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి

### - బిజినపల్లి మండల కేంద్రంలో రోడ్ షోలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** గత మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి రేవంత్ రెడ్డిని సీఎం చేశారని అదే కసితో మరోసారి పనిచేసే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి ప్రతి కార్యకర్త సహకరించాలని ప్రజలు స్వేచ్ఛగా జీవించాలంటే కాంగ్రెస్ పార్టీ తప్పక రావాలని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆదివారం నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రంలో 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తున్నామని అదే తరహాలో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మరో ఐదు గ్యారంటీలను జతచేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుందన్నారు ఎంపీగా గెలుపొందిన వెంటనే నాగర్ కర్నూల్ కు రైల్వే లైన్ తీసుకురావడంతో పాటు నేషనల్ హైవేకు ప్రయత్నాలు మొదలుపెట్టి తప్పకుండా తీసుకువస్తామని తెలిపారు నాగర్ కర్నూల్ లో టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు ఇద్దరు వలస వచ్చిన వారిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య రామచందర్ మిద్దె రాములు మాన్య నాయక్ తదితరులు ఉన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అందించిన రాజ్యాంగ ఫలాల కారణమే నేడు బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీలు రాజ్యాధికారంలో ఉన్నారని రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించకపోతే బహుజనులంతా రాజ్యాధికారానికి దూరమయ్యే వారని, డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని ఎర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీనియర్ నాయకులు జిపి వెంకటేశ్ యాదవ్ ,మండల నాయకులు వాకిటి సుదర్శన్ ,వెంకటేష్ నాయక్ ,చిలుక నవీన్ సాగర్, రాము, బొడ్డుపల్లి శీను, చింతకాయల అంజి, తిరుమలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం : ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రక్షణ కవచంగా ఇచ్చిన ఆర్టికల్ 14, 19 21 ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, గత పది సంవత్సరాలుగా సామాన్యుడి స్వేచ్ఛ ను హరించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత ధోరణి అవలంభించిదని ఆయన ఆరోపించారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఈ దేశ పౌరులకు హక్కులు కలిగి ఉన్నారని, భారతదేశంలో నేడు పరిపాలన కొనసాగుతోంది అంటే అది ఆయన కృషి ఫలితమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ దేశం లో కుల మత ప్రాంతీయ బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ దే అని ఆయన తెలిపారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించి, ఆయన చూపిన మార్గంలో పయనించి నప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్టియుసి రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, జేసిఆర్, జగదీష్, నవనీత , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య పార్టీ శ్రేణులను కోరారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండలంలోని ఎక్వాయి పల్లి, వాయిలి గడ్డ మూల స్థంభంతండాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ఓటర్లను కలిసి చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. మాజీ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షుడు కొంగలి జంగయ్య , నాయకులు శంకర్ నాయక్, పొలం కృష్ణయ్య, పర్శనాయక్, తిరుపతిరెడ్డి, రాజు, శివకుమార్, వీరస్వామి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : అలంపూర్, ఉండవెల్లి, కేటిదొడ్డి, అలంపూర్, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757